01ATP29_01ATP29.qxd 29-02-2024 PM 10:17 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 01 మార్చి 2024 పేజీలు : 04


# మీతోనే ఉంటాను నీతోనే ఉంటాను..

## సై అంటున్న సురేంద్రబాబు



ప్రజలకు అబివాదం చేస్తున్న సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణానికి మొట్టమొదటి సారిగా అమిలినేని సురేంద్రబాబు విచ్చేస్తున్న శుభసందర్భంగా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. అదే విధంగా ఉదయం 8:00 గంటలకు సుమారుగా 250 కార్లతో కాన్వాయ్ బయల్దేరి కళ్యాణదుర్గం పట్టణానికి రావడానికి 4:00 గంటలు సమయం పట్టింది. ఇందులో భాగంగా అమిలినేని మాట్లాడుతూ.. ఎన్నో రకాలుగా ఈ ప్రాంతం వెనుకబడింది. మందుగా పనిచేసిన వారు కూడా కొందరు అభివృద్ధి చేశారు. ఇంకా అభివృద్ధి చేయడం చాలా ఉంది. అభివృద్ధిలో నేను భాగస్వామి ప్రజలతోను, నాయకులతోను, కార్యకర్తలతోను, అమైక్యమై అందరికోసం నియోజకవర్గం కోసం పనిచేస్తానని తెలియజేస్తున్నాను. నిరంతరం ఇక్కడే ఉంటా వీళ్లతోనే ఉంటా ఈ రోజు ఇంత అభిమానం చూసిన తర్వాత నాకు ఇంకా ఉత్సాహం ఉ ంది. ఆ ఉత్సాహంతో ఇంకా కొనసాగిస్తా అని తెలియజేస్తున్నా, బిజెపి ప్రధానమైన అంశము ఇక్కడ తాగునీరు కావాలి, 114 చెరువులకు నీరు కావాలి అది



సురేంద్రబాబుకు ఘన స్వాగతం పలుకుతున్న దృశ్యం

కనీసం రెండున్నర సంవత్సరంలోపు పూర్తి చేయాలని సంకల్పంతో చంద్రబాబునాయుడుతో చర్చించి ఆయన ముఖ్యమంత్రి అయిన తర్వాత చర్చించి ఎంత వీలైతే అంత తొందరగా పూరించి ప్రజల కష్టాలు తీరుస్తానని తెలియజేస్తున్నానన్నారు. ఉమా మహేశ్వరనాయుడు, హనుమంతరాయచౌదరి వీళ్లిద్దరికీ కలుపుకుంటూ ముందకు పోతానన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ భోజన వసతులు కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

# డిప్యూటీ సీఈఓను సరెండర్ చేయాల్సిందే..!



నేలపై కుర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న జడ్పిటిసిలు

# లేదంటే దేనికైనా సిద్ధం

- జడ్పి ఉన్నతాధికారుల తీరుపై జడ్పిటిసిలు ఆగ్రహం
- గౌరవమివ్వని పదవులు ఎందుకు
- సీఎం వద్దకు వెళ్లైనా హక్కులు సాధించుకుంటాం..
- రసాభాసగా మారిన జడ్పి స్టాండింగ్ కమిటీ సమావేశం



జడ్పి ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేస్తున్న జడ్పి చైర్మన్, జడ్పిటిసిలు

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జిల్లా పరిషత్ కార్యాలయం కోసం వచ్చే ప్రజా ప్రతినిధులను కించ పరిచేలా వ్యవహరిస్తున్న జడ్పి సీఈఓ, డిప్యూటీ సీఈఓలు వైఖరిని నిరసిస్తూ జడ్పిటిసిలు స్టాండింగ్ కమిటీ సమావేశంలో నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. జిల్లా పరిషత్ సమావేశ మ ందిరంలో జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ అధ్యక్షతన స్థాయి సంఘం సమావేశాన్ని గు రువారం నిర్వహించారు. జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతోపాటు జడ్పి సీఈఓ నిదియాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమావేశం ప్రారంభం కాగానే ఇటీవల గుడిబండ జడ్పిటిసి భూతరాజు పట్ల డిప్యూటీ సీఈఓ లలితాభాయి వ్యవహరించిన తీరును ఆయన ప్రస్తావిస్తూ జడ్పిటిసిని అవమానించిన డిప్యూటీ సీఈఓను సరెండర్ చేయాలంటూ డిమాండ్ చేశారు. గుడిబండ జడ్పిటిసికి మద్దతుగా పలువురు జడ్పిటిసిలు నిలిచారు. అతేకాకుండా జడ్పి సీఈఓ నిదియాదేవి సైతం ప్రజా ప్రతినిధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, గంటల కొద్ది కార్యాలయం వద్ద అపాయింట్ మెంట్ ఇవ్వకుండా నిరీక్షించేలా చేస్తోందన్నారు. జడ్పిటిసిల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన జడ్పి డిప్యూటీ సిఈఓను సరెండర్ చేయడమే కాకుండా జడ్పి సిఇఓ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ జడ్పిటిసిలు కింద కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. దీంతో జడ్పి చైర్మన్ సైతం జడ్పిటిసిలకు మద్దతుగా వారి వద్దకు వెళ్లి నిల్చుని ఉన్నతాధికారుల తీరును తప్పు బట్టారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో జిల్లా పరిషత్‌లో అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో జరిగిన జడ్పి సర్వసభ్య సమావేశంలో చేసిన తీర్మాణాల ఫైల్‌ను గల్లంతు చేశారని, ఇందులో ఏమి మతలబు ఉందని ప్రశ్నించారు. జిల్లా పరిషత్ నిధులను ఇష్టా రాజ్యాంగా తాగునీటి పథకం నిర్వహణ పేరిట ఒక పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే డిప్యూటీ సీఈఓ డి సెక్ష న్ సూపరింటెండెంట్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కుమ్మక్కై ఇష్టా రాజ్యంగా నిధులను కాంట్రాక్టర్లకు చెల్లించారని, ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని జడ్పి సర్వసభ్య సమావేశంలో తీర్మానించామన్నారు. అంతేకాకుండా జిల్లా పరిషత్ నిధులలో మండలాలు, పంచాయితీలలో తీర్మాణాలను తీసుకురావాలన్న అంశాలను సైతం రద్దు చేస్తూ తీర్మాణంలో పొందు పర్చామన్నారు. వీటన్నింటిపై చర్యలు తీసుకోకుండా మినిట్స్ బుక్కును మాయంచేశారని విమర్శించారు. ఇదే సందర్భంలో పలువురు జడ్పిటిసిలు మాట్లాడుతూ.. తమ మండలాల నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పలు అభివృద్ధి పనుల ఎస్టిమేట్లను పంపితే వాటిని సీఈఓ లాగిన్‌లో పెట్టుకుని మంజూరు చేయడం లేదని ప్రజా సమస్యలను పరిష్కరించనపుడు తాము ఏ విధంగా ప్రజల్లోకి వెళ్లడం జరుగుతుందని నిలదీశారు. తక్షణమే డిప్యూటీ సీఈఓను సరెండర్ చేయాలని, అదే విధంగా నీటి బిల్లుల చెల్లింపులో అవకతవకలకు పాల్పడిన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై సీఈఓ ఎలాంటి ప్రకటన చేయకుండా సభ నుంచి వెళ్లిపోయారు. దీంతో జడ్పి సీఈఓ డౌన్‌డౌన్ అంటూ సమావేశ భవనం నుంచి ప్రదాన గేటు వరకు జడ్పిటిసిలో ర్యాలీగా వెళ్లి నిరసన వ్యక్తం చేయగా జడ్పి చైర్మన్ సైతం వారికి మద్దతుగా నిలిచారు. తమ డిమాండ్‌ను రెండు రోజుల్లో పరిష్కరించాలని లేని పక్షంలో సీఎం వద్దకు వెళ్లి అయినా ఫిర్యాదు చేస్తామని వారు స్పష్టం చేశారు. తమ సమస్య పరిష్కారం అయే ్య వరకు ఎంతవరకు వెళ్లేందుకు సిద్ధమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు జడ్పిటిసిలు పాల్గొన్నారు.

# గిరిజన తాండాల్లో మెరుగైన వసతులు కల్పించాలి

## - జిల్లాకలెక్టర్ పి.అరుణ్‌బాబు





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు , పాల్గొన్న సంబంధిత అధికారులు,నాయకులు

**శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలోని వివిధ గిరిన తాండాలలో మెరుగైన వసతులు కల్పించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సంబధిత అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బంజార సేవా సంఘం ద్వారా వచ్చిన వినతులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ, గిరిజన తాండాలో క్షేత్ర స్థాయిలో పర్యటించి వారికి అవసరమైన మౌళిక వసతుల కల్పనకు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ముఖ్యంగా సురక్షిత త్రాగునీరు, కుళాయి కనెక్షన్లు జెజెఎం క్రింద పనులను త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. చంద్రానాయక్ తాండా, మడుగుతాండా, నల్లగుట్ట తాండా, వారిపల్లి తండా, పిడుబ్ల్యూఎస్ స్కీమ్ ద్వారా త్రాగునీటి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ఇందుకు ఎస్‌టి గ్రాంట్, జడ్పి చైర్మన్ దృష్టికి తీసుకెళ్ళి పనులు త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. వివిధ తాండాల్లో 72 సిసి రోడ్ల పనులను వేగవంతం చేయాలని, కదిరి మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం ఆదేశించిన జీవో ప్రకారమే బంజర్ భవన్ (లేదా) గిరిజన భవన్ నిర్మాణాలకు స్థలసేకరణ కార్యక్రమాలు చేపట్టాలని, అర్హులైన ప్రతి గిరిజనుడికి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలని, వీధిలైట్లు అమర్చాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అఖిలభారత్ బంజార సంఘం జరనల్ సెక్రెటరీ చక్రినాయక్, జిల్లాకార్యదర్శి కాలినాయక్, అదనపు కార్యదర్శి రంగనాథ్‌నాయక్, ధర్మవరం ఆర్‌డిఓ వెంకటశివసాయి రెడ్డి, హౌసింగ్ పిడి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**ఆరోగ్యశ్రీ కార్డులను త్వరితగతిన పంపిణీ చేయండి :** జిల్లా వ్యాప్తంగా ఇంకా 23% ఆరోగ్య శ్రీకార్డులు పంపిణీ చేయాల్సి ఉందని, వాటిని త్వరితగతిన పంపిణీ చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. గురువారం ఆయా శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ముఖ్యంగా ఫారం06, 08 మొత్తం పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ధర్మవరం, కదిరి, పెనుకొండలలో కేటాయించిన పనులుల పూర్తి చేయాలని సంబంధిత ఆర్‌డిఓలను, ఆయా మున్సిపాలిటీలలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. ఇంటిపట్టాల రిజిస్ట్రేషన్‌లు కూడా త్వరితగతిన పూర్తిచేయాలని,అన్ని క్లైములుకలిపి 14,585 ఉన్నాయని, అత్యధికంగా ధర్మవరం నియోజకవర్గంలో ఫారం 6,7,8 పెండింగ్ లో ఉన్నాయన్నారు. ఆ తరువాత హిందూపురం, పుట్టపర్తినియోజకవర్గాల్లో పెడింగ్ ఉన్నాయని వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ అపూర్వభరత్, డిఆర్‌ఓ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

- విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయండి
- పరీక్షల విభాగం జారీ చేసిన ముఖ్య సూచనలను ఖచ్చితంగా పాటించండి
- సిఎస్, డివోలకు ఆర్జేడీ వై.రాఘవరెడ్డి ఆదేశం



మాట్లాడుతున్న ఆర్జేడీ వై.రాఘవరెడ్డి

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పబ్లిక్ పరీక్షలు, ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ ఆర్జేడీ వై.రాఘవరెడ్డి సిఎస్, డివోలను ఆదేశించారు. గురువారం నగరంలోని ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాల సమావేశం హాల్‌లో పదో తరగతి పరీక్షల సిఎస్, డివోలకు పరీక్షల విధులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జేడీ వై.రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ...మార్చి 18వ తేదీ నుంచి 30వ తేదీ వరకు జరిగే పదో తరగతి పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రశ్నాపత్రాలకు ఒక కోడ్ వస్తుందని, ఒక వేళ పేపర్ లీక్ అయితే ఆ పేపర్ ఎక్కడి నుంచి లీక్ అయింది, ఏ సెంటర్ నుంచి లీక్ అయ్యిందో సాంకేతికంగా కనిపెట్టేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐఎఫ్‌ఫి ఫ్యానల్ ఉన్న కేంద్రాల్లో ఇన్విజిలేటర్లు ముందుగానే గదుల్లోకి వెళ్ళిన తర్వాతనే విద్యార్థులను లోపలికి మిగతా 4 లో...



శిక్షణకు హాజరైన సిఎస్, డివోలు

# మహిళా పాడి రైతులకు రుణాలు అందించాలి..

## జగనన్న పాలవెల్లువ ద్వారా పాలసేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: జిల్లా కలెక్టర్ ఎం,గౌతమి



జగనన్న పాల వెల్లువ కేంద్రాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ఎం,గౌతమి,అధికారులు

**ఆత్మకూరు ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

జగనన్న పాలవెల్లవ కింద పాల సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం,గౌతమి అధికారులను ఆదేశించారు.గురువారం మండల పరిధిలోని

వడ్డిపల్లి,పంపనూరు తాండా గ్రామాల్లో ఏర్పాటుచేసిన ఏఎంసియులలో జగనన్నపాలవెల్లువ ద్వారా చేపడుతున్న పాల సేకరణను కలెక్టర్ గౌతమి పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాల సేకరణ ద్వారా కలిగే ప్రయోజనాలును గురించి క్షేత్రస్థాయిలో మహిళా పాడి రైతులకు వివరించారు.ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఏఎంసియులలో అమూల్ సంస్థకు పాలు పోయడం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి క్షేత్రస్థాయిలో అందురు పాల ఉత్పత్తిదారులకు వివరించాలని,ఇందులో ప్రమోటర్స్ కీలక పాత్ర పోషించాలన్నారు.ప్రవేట్ డెయిరీలకు పాలు పోయడం ద్వారా ఎంత ఆదాయం,లాభం వచ్చింది.అమూల్‌కు పాలుపోయడం ద్వారా ఎంత అదాయం,లాభం వచ్చిందనే తేడాను పూర్తిగా అర్థమయ్యేలా వివరించాలని పేర్కొన్నారు.మార్చి ఒకటవ తేదిన చాలా కీలకమైన రోజుని,అన్ని ఏఎంసియులుకు కేటాయించిన లక్ష్యానికి అనుగుణంగా పాల సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల ఉత్పత్తిదారులతో మాట్లాడి ఎలాంటి బలవంతం లేకుండా ఏవిదంగా లాభం వస్తుంది అనేది తెలిపి పాలుపోసేలా చూడాలన్నారు. మహిళా పాడి రైతులకు విస్తృత స్థాయిలో రుణాలు అందించి, పశువులని కొనుగోలు చేసేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు.పాడి రైతులు వారి తోటి పాడిరైతుకు జగనన్న పాలవెల్లువకు పాలుపోయ్యాలని చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అడాప్షన్ అధికారి,డీఆర్డీఏ పిడి నరసింహారెడ్డి,రూట్ ఇంఛార్జ్ రమాదేవి,ఎంపిప హేమలత,వడ్డిపల్లి సర్పంచ్ లక్ష్మినారాయణరెడ్డి,పంపనూరు సర్పంచ్ ఎర్రిస్వామి,ఉప సర్పంచ్ ఆశోక్‌నాయక్,యంపిడిఓ ధశరత రామయ్య,మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలు పేదల పాలిట శాపాలు



కూలిన ఇళ్ల లబ్దిదారులతో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు



విలేఖర్లతో మాట్లాడుతున్న తెదేపా అభ్యర్థి కాలవ

## కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం రూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త:**

జగనన్న కాలనీలు నిరు పేదల పాలిట శాపాలుగా మారాయని, నాసిరకం ఇళ్లను నిర్మించి పేదల జీవితాలతో వైసీపీ నాయకులు ఆటలాడుతున్నారని రాయదుర్గం టిడిపి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మండిపడ్డారు. గురువారం ఉదయం పట్టణ సమీపంలోని 32వ వార్డు, మల్లాపురం లేఅవుట్‌లో గృహప్రవేశానికి ముందే కూలిపోయిన ఇంటిని ఆయన పరిశీలించారు. అనంతరం అక్కడే విలేకర్లతో మాట్లాడుతూ మల్లాపురం లేఅవుట్‌లోని జగనన్న కాలనీలో నాసిరకంగా ఇళ్లు నిర్మించడం వల్లే గురువారం గృహ ప్రవేశం జరగాల్సిన ఇంటి పైకప్పు కూలిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హేమ జ్యోతి అనే మహిళకు పీఎంవై పథకం కింద పక్కా ఇళ్ల మంజూరైందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలకు తోడు ఆమె కుట్టు మిషను ద్వారా సంపాదించిన రూ.1.30లక్షలు కలిపి వైసిపి 30వ వార్డు కౌన్సిలర్ భర్త గోరంట్ల సత్యనారాయణ(స్టోర్‌డీలర్)కు ఇచ్చిందన్నారు. సదరు సొమ్ముతో అతను లబ్దిదారులకు ఇల్లు కట్టించాడన్నారు. ఆమె భర్తకు అంగవైకల్యం ఉండటం వల్ల హేమజ్యోతి సంపాదనపైనే ఆమె కుటుంబం గడుస్తోందన్నారు. వైసీపీ నాయకుడు గోరంట్ల సత్తి నాసిరకంగా ఇంటిని నిర్మించాడన్నారు. అది ప్రవేశానికి ముందే కూలడం కాంట్రాక్టరు స్వార్థానికి సాక్ష్యంగా నిలుస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతో పేదల ఇళ్లను నాసిరకంతో నిర్మిస్తున్న వైసిపి నాయకులను ఏమనాలో అర్థం కావడం లేదన్నారు. కొత్త ఇంటిలో చేరాలన్న సదరు మహిళ ఆశను వైసిపి నాయకుడు నీరు గార్చారని ఆయన మండిపడ్డారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కేంద్రం రూ.1.50లక్షలు రాయితీ ఇస్తే, రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూఎపాయలు సమకూర్చేదన్నారు. చంద్రబాబు సర్కార్ రెండు సెంట్ల స్థలంలో అన్ని రకాల సదుపాయాలతో పక్కా ఇండ్లను నిర్మించిందన్నారు. నేడు వైసిపి ప్రభుత్వం జగనన్న కాలనీల పేరుతో పిచ్చి ప్రచారాలు చేస్తూ నాసిరకం ఇళ్లను నిర్మిస్తోందన్నారు. వైసిపి నాయకులు ధన దాహానికి కూలిపోతున్న జగనన్న ఇళ్లే ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు. సదరు వైసిపి నాయకుడు పట్టణంలో దాదాపుగా వంతకు పైగా ఇళ్లను నిర్మిస్తున్నాడని, వాటిపై విచారణ జరిపిస్తామని తెలిపారు. నాసిరకంగా నిర్మిస్తున్న జగనన్న ఇళ్లపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, జనసేన నియోజకవర్గం అధ్యక్షులు కరేగౌడ మంజునాథ, వార్డు ఇన్‌చార్జ్ రావుత్ రాజశేఖర్, బిసిసెల్ పూజారి తిప్పయ్య, భలే శంకర్, డాక్టర్ చెన్నవీర, నాయకుల తిప్పేస్వామి, పూజారి శివ, బంగి శంకర్, కెడిమి తిప్పేస్వామి, ఎల్లప్ప, దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

03ATP29_03ATP29.qxd 29-02-2024 PM 10:12 Page 1



## ఎస్సీ హాస్టల్ ఉద్యోగి పదవీ విరమణ



వర్కర్‌ను సన్మానిస్తున్న జేడీ మదుసూధన్‌రావు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

నగరంలో సాయినగర్ ఎస్సీ గర్ల్స్ ప్రీ మెట్రిక్ హాస్టల్లో కమాటిగా పనిచేస్తున్న పద్మావతి పదవీ విరమణ సన్మాన సభను గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ నెం:1 హాస్టల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ శాఖ జేడీ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ...కమాటి పద్మావతి తన 42 ఏళ్ల ఉద్యోగ సర్వీసులో సగం సర్వీసు ఒంటిరిగా బ్రతకడం కష్టమన్నారు. అయినా ఆ కమాటి రిటైర్డ్ అయ్యేంత వరకు తన విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ, మరొక వైపు కుటుంబ సభ్యులను చూసుకుంటుండటం అభినందనీయమన్నారు. రిటైర్ట్ తర్వాత కుటుంబ సభ్యులతో సుఖః సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం కమాటిని జేడీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డి, ఎస్సీ హాస్టల్స్ జిల్లా అధ్యక్షులు రామునాయక్, వార్డెన్లు వాణి, శిరీష, శారద, లక్ష్మీనారాయణ, నాగార్జునరెడ్డి, జిల్లా కార్యాలయం సిబ్బంది, వర్కర్లు తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యం పెంచుకోవడం ద్వారా మెరుగైన ఉపాధి



ఎంపికైన అభ్యర్థులతో ప్రిన్సిపాల్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

నైపుణ్యం పెంచుకోవడం ద్వారానే మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ సిఆర్ దివాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళా ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కళాశాల విద్యాశశాఖ ప్రత్యేక చొరవ తీసుకుని బిటెక్ విద్యార్థులతో సమానంగా డిగ్రీ విద్యార్థులకు ప్రత్యేక ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల జెకెసి కోఆర్డినేటర్ వెంకటేషులు, వివిధ కళాశాలలకు ప్రిన్సిపాళ్లు, కంపెనీ ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో అందరూ బాధితులే..!

**- ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు - వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపిదే**

**- ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి**



ప్రజలతో మాట్లాడుతున్న కందికుంట యశోధ దేవి

**కదిరి, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

వైకాపా పాలనలో అందరూ బాధితులేనని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ సతీమణి యశోధ దేవి ఆరోపించారు. గురువారం పట్టణంలోని 22వ వార్డు పరిధిలో ఎన్నికల ప్రచారం తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్‌ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం చేస్తున్న మోసాలు, ఆగడాలు, ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు నమోదు చేసి నానా ఇ బ్బందులకు గురి చేస్తున్నారని, ఇది ఎంత వరకు సమంజసమో ప్రజలు ఆలోచించాలన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలను మభ్య పెట్టి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను విస్మరించి మరోసారి మోసం చేడానికి ప్రజల్లోకి వస్తాడని, జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తామని ప్రగల్భాలు పలికి, నేటికీ ఆ హామీని నెరవేర్చ లేక పోయారన్నారు. ఉద్యోగులు సమస్యలు పరిష్కరించాలని పలు మార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వంలో ఏ మాత్రం చలనం లేదన్నారు. వైకాపా పాలనలో నిత్యవసర సరుకులు కొనలేని స్థితిలో ఉన్నారని, ఇష్టాను సారంగా ధరలు పెంచేయడంతోపాటు వివిధ రకాల పూపాల్లో పనులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకాశాలు లేక ఇతర ప్రాంతాలకు వలస బాట పడుతున్నారని, ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రగల్భాలు పలికి ఆ హామీని విస్మరించారన్నారు. డిఎస్సీ పేరుతో నిరుద్యోగులను మోసం చేశారని మెగా డిఎస్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైకాపా ప్రభుత్వంపై అన్ని వర్గాలు విసిగిపోయారని వచ్చే ఎన్నికల్లో అధికారం టిడిపిదే అని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు వార్డు పరిధిలోకి రాగానే కందికుంట యశోధ దేవికి మహిళలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**అమరాపురం,పిబ్రవరి 29,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల యందు నేడి నుండి మార్చ్ 15 వరకు ఇంటర్ మీడియట్ మొదటి మరియు ద్వితియ సంవత్సరం పరీక్షలు జరుగునని పరీక్షల చీఫ్ సుమన్‌లాల్ నాయక్ డిపార్ట్మెంట్ ఆఫిషర్ మహేష్‌లు తెలిపారు.శుక్రవారం మొదటి సంవత్సరం ఇంటర్ మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించబడునని వారు పేర్కొన్నారు.మొదడి సంవత్సరం నందు 246 మంది,ద్వితియ సంవత్సరం నందు 187 మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని వారు కోరారు.

## ఎస్‌పికి కృతజ్ఞతలు తెలిపిన పోలీస్ అధికారుల సంఘం

**పుట్టపర్తి, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త**

హెడ్ కానిస్టేబుళ్ళుగా పనిచేస్తున్న నూర్ మహమ్మద్, నీల వేణిలకు ఎఎస్‌ఐలుగా పదోన్నతి కల్పించడం పట్ల జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డికి జిల్లాపోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులతో కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం ఎస్‌పి ఛాంబర్ నందు ఎస్‌పిని వారు మర్యాద పూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో పోలీసు సమస్యలపై ఎస్‌పి చర్చించడం జరిగిందన్నారు. ఎస్‌పి కలసిన వారిలో రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, జిల్లా పోలీస్ అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్‌నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్‌లు ఉన్నారు.





ఎస్‌పి కృతజ్ఞతలు తెలుపుతున్న దృశ్యాలు

## నేటి నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న డీవీఈవో వెంకటరమణ నాయక్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

మార్చి 1వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతున్నట్లు అనంతపురం జిల్లా ఇంటర్ పరీక్షల ఇన్‌చార్జ్ డీవీఈవో వెంకటరమణ నాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 58 పరీక్షల సెంటర్లలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగే పరీక్షలకు మొత్తం 41,556 మంది విద్యార్థులు హాజరుకానునట్లు తెలిపారు. పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు బెంచీలు, లైట్లు. ఫ్యాన్లు, త్రాగునీరు, మరుగుదోడ్లు ఏర్పాటు చేశామన్నారు. అలాగే మెడికల్ సిబ్బంది అవసరమయ్యే మందులతో అందుబాటులో ఉంటారని, పరీక్షలు జరిగే చోట 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, గట్టి పోలీసు బందోబస్తు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇన్విజిలేటర్లు, సిఎస్, డివోలను నియామించి పరీక్షల విధులపై శిక్షణ ఇచ్చామన్నారు. పరీక్షల్లో మాస్ కాఫీయింగ్ జరగకుండా ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పరీక్షలను ప్రశాంతంగా, పకడ్బం దీగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలు రాయడానికి వచ్చే విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు.

## ప్రభుత్వానికి గుణపాఠం చెప్పడానికి సిద్ధం

**- ఏపిటిఎఫ్ నేతలు**




మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

ఎపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిరాజుద్దీన్ అధ్యక్షతన గురువారం స్థానిక అనంతపురం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అసోషియేషన్ అధ్యక్షులు పెద్దన్న గౌడ్ మాట్లాడుతూ.. ఉద్యోగ, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కొత్తగా ఉద్యమాలకు, పోరాటాలకు రోడ్లపైకి రావడం లేదని, మీ ప్రభుత్వ తీరు మాత్రమే కొత్త, కొత్తగా ఉందని ఎన్నికల ముందు ఓ మాట, ఎన్నికల తర్వాత ఓ మాట ఇలా కొనసాగితే రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఈ ప్రభుత్వం గుణపాఠాలు నేర్చుకుని, గద్దె దిగేందుకు సిద్ధం కావాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, జిల్లా గౌరవ అధ్యక్షులు డి.ప్రభాకర్, ఎన్‌జిఓ నగర అధ్యక్షులు మనోహర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సతీష్ ఓబులేసు, రాష్ట్ర కౌన్సిలర్స్ సర్దార్‌వలి, వెంకట రమణ, అంజలీ దేవి, నాయకులు ఈశ్వరయ్య, పూర్ణచంద్ర తిప్పేస్వామి, శ్రీనివాసులు, రామాంజినేయులు నూర్ మొహ్మద్ అడవిరాజు, హనుమంతు, మదన్‌మోహన్, రామాంజి, బాబ్జాన్ అనంతయ్య సుంకప్ప, అర్షద్ హుస్సేన్ పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షన్లు, మహిళా ఉపాధ్యాయులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపోలేరమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ



విరాళం అందచేస్తున్న దృశ్యం

**నార్పల రూరల్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కోటవీధిలో శ్రీపోలేరమ్మతల్లి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివక్రిష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మెల్లంపూటి శివకృష్ణచౌదరి విగ్రహా ఏర్పాటుకు 22 వేల రూపాయల విరాళం అందచేశారు. దాత శివకృష్ణచౌదరి తండ్రి మెల్లంపూటి సూర్యప్రకాష్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కమిటీ వారు దాత తండ్రి సూర్యప్రకాష్‌కు ఘనస్వాగతం పలికి సన్మానం చేశారు. అమ్మవారి భక్తులు శివకృష్ణచౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట సద్గురు మూర్తి, ప్రసాద్‌నాయుడు, తోట రామకృష్ణ, ఇండ్ల చిన్నరాయుడు, కొండిశెట్టి ప్రవీణ్‌కుమార్, నాగేంద్ర, బ్రహ్మ, విజయ్, టైగర్ అమ్మా, రహమతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

## మాంటి స్సోరిలో విజ్ఞాన్ ఉత్సవ్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

స్థానిక సంగమేష్‌నగర్, గుత్తిరోడ్‌లో మాంటిస్సోరి పాఠశాలల్లో నేషనల్ సైన్స్ డేను పురస్కరించు కొని, విజ్ఞాన్ ఉత్సవ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని, ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైన్స్ బ్రైరియాక్స్ అనే క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సైన్స్‌కు సంబంధించి పలు అంశాలలో నిర్వహించిన ఈ క్విజ్‌లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి అబ్బుర పరిచారు. ప్రదర్శనను తిలకించిన ప్రిన్సిపాల్స్ కె.పద్మావతి, ఎ.రమాదేవి, విద్యార్థుల నమూనాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం



**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

స్థానిక 3వ రోడ్లుఓ ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఫిబ్రవరి 2న సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు. సివిరామన్‌గా పేరు గాంచిన ప్రముఖ భౌతిక శాస్త్ర వేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ ఆయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కుంటామన్నారు. చివరిగా గెలుపొందిన వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలు ←

## ప్రజలకు మేలు చేసిన ముఖ్యమంత్రిని మరోసారి దీవించండి : ఎమ్మెల్యే తోపుదుర్తి



నూతన సచివాలయంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి, మండలకన్వీనర్, సర్పంచ్,ఎంపిటిసిలు,నాయకులు.



నూతనంగా ఏర్పాటు చేసిన సిసిరోడ్డు ప్రారంభిస్తున్న దృశ్యం.

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి29ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలందరు మరోసారి దీవించాలని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు.ఆకుతోటపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయంను సర్పంచ్ గురుప్రసాద్, ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి,సునీల్‌దత్తారెడ్డి, స్థానిక,మండల నాయకులతో కలసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిన ఘనత సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో ఎన్నో ప్రభుత్వాలు చూశాము కాని ఏ ప్రభుత్వంలోనైనా 57 నెలల కాలంలో ఒక్కో కుటుంబానికి లక్షల రూపాయాలు అకౌంట్‌లో వేశారని అదే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీలకు,కులాలకు, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణీకంగా సంక్షేమ పథకాలు అమలు చేసి మహిళల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుంది అన్నారు.రాష్ట్ర సంపదను నారా వారి కుటుంబం దోచుకుంటే జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు పంచి పెడుతున్నారన్నారు.ఇంత మేలు చేసే ముఖ్యమంత్రిని గతంలో ఎప్పుడైనా చూశారని ఇలాంటి సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి రాబోయే ఎన్నికల్లో మీ ఆశీస్సులు అందించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సిఎంను చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలందరికి అందించాలనే ఉద్దేశ్యంతో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి ఎక్కడ అవినీతి లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందివడం జరుగుతుందన్నారు. కావున రాబోయే ఎన్నికల్లో బాబు అండ్‌కోకు బుద్ధిచెప్పడానికి మీరంత సిద్దమని ప్రజలను కోరాడంతో వారు మీము అంత సిద్దమేన్నారు. అనంతరం సచివాలయం2 పరిధీలో రూ.35 లక్షలతో ఏర్పాటు చేసిన సిసిరోడ్డును ప్రజాప్రతినిధులు,నాయకులతో కలసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వర రెడ్డి, సీనియర్ నాయకులు నారాయణరెడ్డి,మండలకన్వీనర్ గోవిందరెడ్డి, ఎంపిపి వరలక్ష్మి, జెడ్పిటిసి చంద్రకుమార్,సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి,సావిత్రి శ్రీనివాసులు, ప్రశాంత్‌కుమార్, ఆకుతోటపల్లి మాజీ సర్పంచ్ సాకే ఆనంద్,ఎంపిడిఓ వై.పుల్లయ్య,పంచాయితీ కార్యదర్శి రమాదేవి, మండల స్థాయి అధికారులు శ్రీనివాసులు రెడ్డి,సోమశేఖర్, అంజినేయులు,సచివాలయ సిబ్బంది, వలంటర్లీ, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన ఆరోగ్య,సచివాలయ కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



ఆలమూరులో నూతన ఆరోగ్య ఉప కేంద్రంను ప్రారంభించిన ఎమ్మెల్యే

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి29ప్రభాతవార్త:**

అనంత రూరల్ మండలం ఆలమూరు గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం,సచివాలయ కేంద్రాలను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, మండల, స్థానిక,వార్డు సభ్యులు,నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజల ఆరోగ్యంపై అధిక దృష్టి సాధించి ప్రతి పేద ప్రజలు ఆరోగ్యంగా జీవించడం కోసం వారికి మేరుగైన అందించలనే ఉద్యశ్యంతో ప్రతి గ్రామ సచివాలయం పరిధీలో ఒక ఆరోగ్య ఉప కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని అదే విధంగా అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందివడం కోసం గ్రామ సచివాలయ కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని కావున ప్రజలందరు, ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరెడ్డి,మండలకన్వీనర్ గోవిందరెడ్డి, ఎంపిపివరలక్ష్మి, ,జెడ్పిటిసి చంద్రకుమార్, ఎంపిటిసి రామ్ములమ్మ,నాయకులు వెంకటేశ్వరరెడ్డి, చంద్రమౌళి, ఓబిలేసు,పంచాయితీ కార్యదర్శి సర్దార్‌వలి, మండల స్థాయి అధికారులు వై.పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి,సచివాలయ సిబ్బంది,ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియో పై అవగాహన శిక్షణ కార్యాక్రమం



సమావేశంలో మాట్లడుతున్న వైద్యాదికారి స్వాతిలక్ష్మి

**బుక్కరాయసముద్రం ఫిబ్రవరి 29, ప్రభాతవార్త**

బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యఅదికారి స్వాతిలక్ష్మి, ఎంపీడిఓ శోభారాణి ఆధ్వర్యంలో మార్చి 3వతేది జరుగు పల్స్ పోలియో పై గురువారం ఎంపీడిఓ కార్యాలయంలో శిక్షణకార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగ వారుమాట్లడుతూ బుక్కరాయసముద్రం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిదిలో 38 పల్స్‌పోలియో బూతులను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు.వాటితోపాటు బస్టాండ్‌లో ట్రాన్సిస్టర్ పాయింట్ ,మొబైల్‌టీం సభ్యలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఐదు సంవత్సరంలో పు పిల్లలందరికి తప్పనిసరిగ పోలియోచుక్కలు వేయాలన్నారు. బుక్కరాయసముద్రం ఆరోగ్యకేంద్రం పరిదిలో ఐదు సంవత్సరంలోపు పిల్లలు 4213 మందిఉన్నారు. వీరందరికి తప్పనిసరిగ మార్చి 3న ఉదయం 6గంటలనుండి సాయిత్రం 5గంటలవరకు పల్స్‌పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సిహెచ్చ్‌ఓ మోహన్‌రావు, వైద్యసిబ్బంది, ఐసీడిఎస్ సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ రావాలి

**- నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వీరాంజినేయులు**

**శింగనమల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**



మహిళతో మాట్లాడుతున్న సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు

రాష్ట్రంలో పేదలకు మేలు జరగాలన్నా, మరోసారి రాష్ట్రంలో పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా, అభివృద్ధి పథకాలు కొనసాగాలన్నా జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని నియోజకవర్గ సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు అన్నారు. గురువారం మండల పరిధిలోని నిదనవాడ గ్రామంలో పరిచయ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈరక సందర్భంగా ప్రజలను పలకరిస్తూ వైఎస్‌ఆర్‌సిపి ప్రభుత్వంలో జరిగిన మంచిని వివరించారు. రానున్న సాధారణ ఎన్నికల్లో మీ ఓటును ఫ్యాన్ గు ర్తుకు వేసి గెలిపించాలన్నారు. జగన్ మేనిఫెస్టోను అమలు చేసి చూపించారని, గతంలో ఎన్నికల హామీలను తుంగలోకి తొక్కి ఏ విధంగా ప్రజలను మోసం చేశారో ప్రతి ఒక్కరు గుర్తు పెట్టుకోవాలన్నారు. 2014-2019 వరకు తన పాలనలో చంద్రబాబునాయుడు తన పరిపాలనలో సంక్షేమ పథకాలు ఎందుకు అమలు చేయలేదో ప్రజలు గుర్తించాలని కోరారు. బాబు హామీలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని హితవు పలికారు. జగన్ చెప్పిన ప్రకారం హామీలను నెరవేర్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పతంలోనడిపిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకుంటే మరింత అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు శ్యామలమ్మ, ఎంపిటిసి సునీత, వైసీపీ నాయకులు చెన్నకేశవులు, ప్రతాప్‌రెడ్డి, వెంకటనారాయణ, రామాంజినేయులు, శ్రీకాంత్‌రెడ్డి, గురుగుంట్ల కాటమయ్య తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవస్థానంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ



భక్తులకు అన్నప్రసాద వితరణ గావిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

నగరంలోని పాతూరులో మూలాంజినేయస్వామి సన్నిధానంలో దగురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు హరి నారాయణ మాట్లాడుతూ.. ఆలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠించి ఐదు సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. ఐదవ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా విశేష పూజలు, హోమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ హోమం కార్యక్రమానికి వేలాది మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం పద్మావతి ఎద్యుకేషనల్ సర్వీసెస్ కోఆర్డినేటర్ మట్టా చంద్రశేఖర్ వాల్మీకి, సిరిగుప్ప రాఘవేంద్ర, మహేష్ భక్తుల సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. వారికి ఆలయ ట్రస్టు తరుపున అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులతో పాటు వాల్మీకి చంద్రశేఖర్ సిరుగుప్ప రాఘవేంద్ర మహేష్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిసిఎంఎస్ చైర్మన్‌ను కలిసిన బొమ్మనశ్రీరామిరెడ్డి



డిసిఎంఎస్‌చైర్మన్‌తో బొమ్మనశ్రీరామిరెడ్డి

**శింగనమల, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

డిసిఎంఎస్ సర్వసభ్య సమావేశంలో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని డిసిఎంఎస్ కార్యాలయంలో చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డిని, డిసిఎంఎస్ డైరెక్టర్ బొమ్మనశ్రీరామిరెడ్డి కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించారు. ఆయనతోపాటు పలువురు డిసిఎంఎస్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరం



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో పాపంపేటలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరం ముగింపు కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డా.ఎసిఆర్ దివాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. సమాజంలోని రుగ్మతలు, మూఢనమ్మకాల పట్ల ప్రజలను చైతన్య పరచాలని సమాజంలోని సమస్యలను తీసుకోవడమే కాకుండా వాటి పరిష్కార మార్గాల కోసం అన్వేషణ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ పిఓ శ్రీనివాసులు, అధ్యాపకులు శేషారెడ్డి, సోమశేఖర్, సుధాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## మోక్షిత్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ వేడుకలు



సైన్స్ ఫెయిర్ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్య

**అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**

స్థానిక విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లోని మోక్షిత్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ వేడుకలు చాలా అట్టహ్యాసంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారు తయారుచేసిన ప్రాజెక్టులతో వాటిని వివరిస్తూ చాలా ఉత్సాహంగా, ఉత్తేజంతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెస్ వై.లక్ష్మిసుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

04ATP13_04ATP13.qxd 29-02-2024 PM 10:41 Page 1



# వజ్రకరూరులో బాబు షురిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం

- ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేసిన ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్
- గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు



బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

**ఉరవకొండ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**
ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం వజ్రకరూరు మండల కేంద్రంలో జరిగిన 'బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమానికి విశేష స్పందన కనిపించింది. ఎమ్మెల్యే మండల కేంద్రానికి చేరుకోగానే పార్టీ శ్రేణులు గజమాలతో ఘన స్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులతో కలిసి ఆయన వివిధ కాలనీల్లో పర్యటించారు. రాష్ట్రంలో తెలుగుదేశం నేతృత్వంలోని టీడీపీ-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే పథకాలను వివరించి సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు నెలకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వడం జరుగుతుందన్నారు. మహాశక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఒక కుటుంబంలో ఎంత మంది ఉన్నా నెలకు 1,500 రూపాయలు ఇస్తామన్నారు. తల్లికి వందనం కార్యక్రమం ద్వారా ఎంత మంది పిల్లలున్నా అందరికీ ఏడాదికి 15,000 రూపాయలు ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకొంటుందని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, మహిళల్ని మహాశక్తులుగా తయారు చేసే బాధ్యత మా ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ నూతేటి వెంకటేష్, జనసేన మండల అధ్యక్షులు అచనాల కేశవ, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాబు షురిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కరపత్రాల పంపిణీ అనంతరం గ్రామస్థులతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

# ఉప్పరపల్లిలో నూతన సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే.



ఉప్పరపల్లిలో వాటర్‌ట్యాంక్ ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే.

**అనంతపురం రూరల్,ఫిబ్రవరి29(ప్రభాతవార్త:**
అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామ పంచాయితీలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం,నూతనంగా ఏర్పాటు చేసిన తారురోడ్డు,సిసి డ్రైనేజీకాలువలను రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి,గ్రామ సర్పంచ్ సావిత్రీ శ్రీనివాసులు, స్థానిక,మండల,వార్డు సభ్యులు,నాయకులు, అధికారులతో కలసి ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అందించే సంక్షేయ పథకాలు అర్హులైన ప్రజలందరికి అందించలనే ఉద్యశ్యంతో ప్రతి గ్రామంలో సచివాలయం కేంద్రంను ఏర్పాటు చేయడం జరిగిందని వీటీ ద్వారా ప్రభుత్వ పథకాలు అందించడలో ఎక్కడ అవినీతి అక్రమాలు లేకుండా ప్రజల వద్దకే చేర్చడం జరుగుతుందన్నారు. ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవాలన్నారు.గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన తారురోడ్డు,డ్రైనేజీ కాలువలను ఆయన ప్రారంభించారు.అదే విధంగా ఉప్పరపల్లి గ్రామ ప్రజలకు నీటీ సమస్య లేకుండా చేయడం కోసం గ్రామంలో వాటర్ ట్యాంక్‌ఏర్పాటుకు భూమిపూజచేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లాప్రధానకార్యదర్శి నాగేశ్వరరెడ్డి,మండల కన్వీనర్ గోవిందరెడ్డి, ఎంపిపి వరలక్ష్మి, జెడ్పిటిసి చంద్రకుమార్, సర్పంచ్‌లు భాస్కర్‌రెడ్డి,ఉప సర్పంచ్ బండిరమాదేవి భాస్కర్,వైకాపానాయకులు సచివాలయ కన్వీనర్లు,పంచాయితీ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, మండల స్థాయి అధికారులువై. పుల్లయ్య, శ్రీనివాసరెడ్డి, అంజినేయులు, సోమశేఖర్, సచివాలయ సిబ్బంది, వలంటర్లీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార పర్వంలోకి దిగిన పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన

- తొలిరోజు శివాలయంలో రుద్రాభిషకాలు, ప్రత్యేక పూజలు
- మహిళలతో కలిసి విస్తృతంగా ప్రచారం
- బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ సిక్స్ పథకాన్ని జనంలోకి తీసుకెళ్లిన జ్ఞాన
- పరిటాల శ్రీరామ్ ధర్మవరంలో టిడిపి జెండా ఎగురవేస్తాను.. జ్ఞాన



ప్రచారం నిర్వహిస్తున్న పరిటాల జ్ఞాన



**అనంతపురం, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త బ్యూరో**
ధర్మవరంలో ఊపందుకున్న ఎన్నికల ప్రచార పర్వంలోకి ఇప్పుడు పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన కూడా దిగారు. తన భర్త తరపున ప్రచారం చేసేందుకు జ్ఞాన పక్కా ప్రణాళికతో ధర్మవరంలో అడుగుపెట్టారు. ముందుగా 7వ వార్డులో ఉన్న శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 7వ వార్డులోనే ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టారు. టిడిపి ప్రవేశ పెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ 6 పథకాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటా తిరిగారు. ప్రతి ఇంటి వద్దకు వెళ్లి మహిళల్ని కలుసుకుని సూపర్-6 పథకాలను వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే.. ప్రతి ఏటా ఉచితంగా మూడు గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ప్రతి నెల 1500 ఆర్థిక సాయం, ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మకు వందనం వంటి పథకాల్ని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మరోవైపు ధర్మవరంలో చేనేతలను ఆదుకునేందుకు పరిటాల శ్రీరామ్ ఒక ప్రణాళిక రూపొందించారని చెప్పారు. మహిళలకు ఉపాధి కల్పించే విధంగా స్టిచ్చింగ్ యూనిట్స్‌ను ధర్మవరం తీసుకొస్తారని జ్ఞాన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పరిటాల శ్రీరామ్ ధర్మవరంలో టిడిపి జెండా ఎగురవేస్తారని, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారని పరిటాల జ్ఞాన తెలిపారు.

# చంద్రబాబు పోటీ చేసినా రాప్తాడులో గెలవలేరు

- సీట్లు అమ్ముకుంటున్న చంద్రబాబు
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**
రానున్న ఎన్నికల్లో రాప్తాడులో చంద్రబాబుపోటీ చేసిన గెలవలేరని ప్రజా బలం తమకే ఉందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని ఆర్ అండ్ అతిథి గృహంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న ఎన్నికల్లో ఎలాగో గెలవలేమన్న భావనతో చంద్రబాబునాయుడు టికెట్ల బేరానికి పెట్టారన్నారు. ఒక్కో సీటును 50 నుంచి 100 కోట్లకు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. కళ్యాణదుర్గం టికెట్‌ను ఎంతకు అమ్ముకున్నారో స్పష్టం చేయాలన్నారు. అదే విధంగా ధర్మవరం, అనంతపురం, గుంతకల్లు టికెట్లను ఎంతకు బేరం పెట్టారని ఆయన ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్ జగన్‌మోహన్‌రెడ్డి నా నాలుగో భార్య అంటున్నాడని ఆయన దిగజారుడు తనానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమని విమర్శించారు. మగవారిపై ఇష్టపడేందుకు పవన్ కళ్యాణ్ ఏమన్నా గే నా అని ప్రశ్నించారు. అలాంటి లక్షణాలు ఏవైనా ఉంటే మంచి చికిత్స చేయించుకోవాలని పవన్ కళ్యాణ్‌కు సూచించారు. రానున్న ఎన్నికల్లో రాప్తాడులో తనపై గెలవలేమన్న భావనతో తన వ్యక్తిత్వ హరణనానికి టిడిపి నేతలు దిగజారుతున్నారని ఘ్యాటుగా హెచ్చరించారు. రాప్తాడులో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు సభ పెడతామంటున్నారని, దానిని తాము కూడా స్వాగతిస్తామన్నారు. రాప్తాడు సభకు వచ్చేలోపు జిల్లాలో టిడిపి టికెట్లను ఎంతకు అమ్ముకుంటున్నారో సమాధానం చెప్పి రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఇన్ని విమర్శలు చేసినా తన గెలుపును ఎవరూ ఆపలేరని స్పష్టం చేశారు. విలేకర్ల సమావేశంలో పలువురు నేతుల పాల్గొన్నారు.

# ప్రారంభమైన హజరత్‌మస్తాన్ వలి ఉరుసు మహోత్సవాలు

**శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), ఫిబ్రవరి 29, ప్రభాతవార్త ప్రతినిధి:**
మండల కేంద్రమైన కొత్తచెరువులో కులమతాలకు అతీతంగా వెలసిన హజరత్ సయ్యద్ షా మస్తాన్ వలి 121వ ఉరుసు మహోత్సవం గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. సాయంత్రం 05:30 గంటలకు దర్గా కమిటీ మేనేజర్ అతావుర్ రహిమాన్ స్వగృహం నుండి ఎమ్మెల్యే చాదర్ గలఫ్‌ను హజరత్ మస్తాన్ వలి దర్గా వరకు శిరస్సున మోస్తూ హజరత్ మస్తాన్ వలి షా మజార్‌పై కప్పడంతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం రాత్రి 10:00 గంటలకు పూలచాందనీతో ఫకీరుల దప్పు వాయిద్యాల మధ్య పుర వీధులలో ఊరేగింపుగా దర్గాకు చేరుకొని గ్రామ పెద్దలు, దర్గాకమిటీ మేనేజర్ గంధం మహోత్సవంను నిర్వహించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా భక్తాదులకు అన్నపానీయాలు ఏర్పాటు చేశారు. చాదర్ గలఫ్ అయిన అనంతరం ఎమ్మెల్యేకు, స్థానిక ప్రజాప్రతినిధులకు, దర్గా కమిటీ వారు దుశ్శాలువ, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ మేనేజర్ అతావుర్‌రహిమాన్, జిల్లా వక్ఫ్‌బోర్డు ఉపాధ్యక్షుడు షాజహాన్, ఎంపిటిసి-1 మహమ్మద్ రఫీ, అంగడి సోము, వార్డుమెంబర్ కేశప్ప, ఆవుల అశోక్, హిందూ,ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బుడా అధ్యక్షుడిగా అధికార బాధ్యతల స్వీకరణ

**బళ్లారి, ఫిబ్రవరి29, ప్రభాతవార్త;**



బుడా అధ్యక్షుడిగా అధికార బాధ్యతలు స్వీకరించిన జె.ఎస్.ఆంజనేయులు

బళ్లారి నగరాభివృద్ధి ప్రాధికారం(బుడా) అధ్యక్షుడిగా జె.ఎస్.ఆంజనేయులు గురువారంనాడు అధికార బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో 2023లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 135 స్థానాలు గెలిచి సిద్ధరామయ్య నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడింది. 8 నెలల అనంతరం పార్టీ అధిష్ఠానం సూచన మేరకు పార్టీలో కార్యర్తలుగా విశేష సేవలు అందించిన 44 ప్రముఖ కార్యకర్తలకు వివిధ బోర్డులు, మండలిలకు అధ్యక్ష స్థానాలు కల్పిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో బుడా అధ్యక్షుడిగా పార్టీ సీనియర్ నాయకుడు జిల్లాకు చెందిన జె.ఎస్.ఆంజనేయుల్ని నియమించింది. 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జె.ఎస్.ఆంజనేయులు బుడా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. తిరిగి నేడు రెండోసారి బుడా అధ్యక్షుడిగా అధికార బాధ్యతలు చేపట్టారు. కాంగ్రెస్ అధిష్టానం తనపై విశ్వాసం ఉంచి బుడా అధ్యక్షుడిగా నియమించినందుకు తమ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు, బళ్లారి నగరాభివృద్ధికి బుడా సమగ్రాభివృద్ధికి శక్తివంచన లేకుండా శ్రమిస్తానని చెప్పారు. నూతన బుడా అధ్యక్షుడిగా నియమితులైన జె.ఎస్.ఆంజనేయులును జిల్లా కాంగ్రెస్ కార్యాధ్యక్షుడు బోయపాటి విష్ణు, కాంగ్రెస్ పార్టీ పదాధికారులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# 18 నుంచి జరిగే పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించండి

**మొదటిపేజీ తరువాయి...** పంపించాలన్నారు. సిఎస్, డివోలు పోలీసు, ఇతర సిబ్బందితో సమన్వయం చేసుకోవాలన్నారు. పరీక్షల కేంద్రాల్లోకి ఎవరు సెల్ ఫోన్లు తీసుకెళ్ళకూడదని, వాటిని భయటే పెట్టాలన్నారు. పరీక్షల విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఎంలు, టీచర్లు ఎలాంటి ప్రలోబాలకు తలొగ్గకూడదన్నారు. పరీక్షల కేంద్రాల్లోకి భయట వ్యక్తులను అనుమతించకూడదన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సిఎస్,డివోలు పరీక్షల విభాగం జారీ చేసిన ముఖ్య సూచనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. ఏసి గోవిందునాయక్ మాట్లాడుతూ...ఈనెల 18వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నామని, జిల్లా వ్యాప్తంగా 142 సెంటర్లు ఏర్పాటు చేశామని, ఉదయం 9:30 గంటల నుంచి 12:45 గంటల వరకు జరిగే పరీక్షలకు 40,062 మంది విద్యార్థులు హాజరుకాబోతున్నారని తెలిపారు. అలాగే ఓపెన్‌స్కూల్ పదో తరగతి, ఇంటర్మీడియ్ పబ్లిక్ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 17 సెంటర్లు ఏర్పాటు చేశామని, మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు జరిగే పరీక్షలకు 3749 మంది విద్యార్థులు హాజరుకాబోతున్నారని తెలిపారు. పరీక్షల కేంద్రాల్లో విద్యార్థులకు బెంచీలు, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, త్రాగునీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే మెడికల్ సిబ్బంది అవసరమయ్యే మందులతో అందుబాటులో ఉంటారన్నారు. గట్టి పోలీసు బందోబస్తు కూడా నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లకు, ఇబ్బందులకు తావు లేకుండా సజావుగా, ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం అనంతపురం డీవైఈవో శ్రీనివాసరావు, గుత్తి డీవైఈవో శ్రీదేవి, డీసీఈబీ సెక్రెటరీ పురుషోత్తం బాబు పరీక్షల విధులలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఈవో ఆఫీసు సూపరింటెండెంట్ సరళ కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటమి భయంతో ఏకమవుతున్న ప్రతిపక్షాలు

- ఎన్ని పార్టీలు కలిసినా వైసీపీదే విజయం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



ఎమ్మెల్యే అనంతను ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళ

**అనంతపురం సిటీ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**
రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదన్న భయంతో ప్రతిపక్షాలు అన్ని ఏకమవుతున్నాయని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఎద్దేవా చేశారు. నగరంలోని 27, 29 డివిజన్ల పరిధిలో ఇంటింటికీ వైసీపీ కార్యక్రమంలో భాగంగా స్థానిక కార్పోరేటర్లు సోని రమణ, సైపుల్లా బేగ్‌తో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఇంటింటికీ వ ఎళ్లి వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించే బ్రౌచర్లను పంపిణీ చేశారు. సీఎం జగన్ పాలనలో అందిన సంక్షేమం నగరంలో జరిగిన అభివృద్ధిని చూసి మరోమారు వైసీపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ.. టిడిపి, జనసేన ఉమ్మడిగా నిర్వహించిన జెండా సభకు ప్రజల నుంచి స్పందన అంతంత మాత్రంగానే కనిపించిదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వ్యక్తిగత కక్షతో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. ఓటమి భయంతో ప్రజలంతా నావైపు ఉండాలన్నట్లు పవన్ కళ్యాణ్ వ్యవహరిస్తున్నారన్నారు. గతంలో చిరంజీవి ప్రజా రాజ్యం పెట్టి కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారని, ఈ ఎన్నికల తర్వాత టిడిపి, జనసేనలు కనిపించవని స్పష్టం చేశారు. చివరి ఎన్నికలు కావడంతో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్‌లు కలిసి వస్తున్నారని ఎందరు కలిసి వచ్చినా విడివిడిగా వచ్చినా జగన్‌ను ఏమీ చేయలేరన్నారు. గతంలో టిడిపి, జనసేనలు, బిజెపిలు కలిసి అధికారం చేపట్టి రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని ఏ మాత్రం పట్టించుకోని విషయం ప్రజలంతా గమనిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల మద్దతు సీఎం జగన్‌కు ఉందని రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా సీఎం జగన్‌కు అండగా నిలుస్తారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పలువురుప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా



ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

**అనంతపురం, ఫిబ్రవరి 29, ప్రభాతవార్త**
అనంతపురం పట్టణమునకు త్రాగునీటిని సరఫరా చేస్తున్న పెన్నా అహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నందు గల పంపు హౌస్‌లోని మోటర్ మరమ్మత్తు కారణముగా పట్టణం నందు త్రాగునీటి సమస్య ఉన్న హమాలీ కాలనీ, మరువకొమ్మ కాలనీ, మంగళవారి కాలనీ, మారుతీ నగర్ ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు మరియు సమసాత్మక ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయమని ఆదేశించారు. కమిషనర్ ఆదేశాలమేరకు 12 పెద్ద ట్యాంకర్లు మరియు 5 చిన్న ట్యాంకర్ల ద్వారా గురువారం రోజు మొత్తం 56 ట్రిప్పుల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగింది. మూడవ మోటర్ వీలయినంత త్వరగా మరమ్మత్తు చేసి నగర ప్రజలకు యధాస్థితిగా నీటిని సరఫరా చేయడం జరుగుతుంది. వాటర్ ట్యాంక్ కొరకు చంద్రశేఖర్,, డి.ఈ. 9849907387, సుబ్బిరెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్, 9703021788, శ్రీనివాసులు, వర్క్ ఇన్‌స్పెక్టర్ 7702738209లను సంప్రదించవలెనని ఒక ప్రకటనలో తెలియజేశారు.

# కటిక దరిద్రం అనుభవించాం

- రాష్ట్రపతి ప్రధానమంత్రిల సరసన నిలబడ్డాం - ఎదుగుదల తల్లి, తండ్రిల పూజా ఫలమే
- ఆంజనేయ, శివాలయ నిర్మాణం, ప్రతిష్టలో పాల్గొన్న విద్యా సంస్థల అధినేత ఖాసీం ఖాన్





దేవాలయం , మాట్లాడుతున్న ఖాసీం ఖాన్



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 29 ప్రభాతవార్త**
తల్లి, తండ్రులు చేసిన పూజా ఫలం ఎంతో ఉన్నత స్థితికి చేర్చింది. ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని నేడు జన్మనిచ్చిన ప్రాంతంలో ఆలయాలు నిర్మించి తమ చేయూతని అందించాలన్న లక్ష్యంతోనే దాదాపుగా 12 లక్షలు విరాళం ఇచ్చి తన తల్లి చాంద్ బి ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు రాజకీయవేత్త విద్యా సంస్థల అధినేత పి.లైన్‌ఖాసీంఖాన్ పేర్కొన్నారు. ముదిగుబ్బ మండలం నాగారెడ్డిపల్లి గ్రామంలో ఆంజినేయ ఆలయంతోపాటు ఈశ్వరుని శివలింగం ఏర్పాటు చేయాలన్న గ్రామస్తుల అభిష్టం మేరకు పురాతనమైన ఆంజినేయ ఆలయంలో నూతన నిర్మాణాలు చేపట్టి ఈశ్వరాలయము ఆంజినేయస్వామి ఆలయము నిర్మించాలని గ్రామంలో జన్మించిన కడప ఎం.వెంకటరమణ తన దృష్టికి తీసుకురావడంతో నిర్మాణాల ఏర్పాటుకు తన వంతు సహాయముగా దాదాపు 12లక్షల నిధులు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాలయ కమిటీ కార్యదర్శి శివారెడ్డి, సభ్యులు సూర్యనారాయణ, టి.వెంకటరమణ, రాజారెడ్డి, ఎం.హనుమంతరెడ్డి, పి.హనుమంతరెడ్డి, జయచంద్ర, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేద్దాం... పెద్దిరెడ్డి ఆదేశాలు పాటిద్దాం -మక్బుల్‌అహ్మద్



సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్

**తనకల్లు, ఫిబ్రవరి 29,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ఎస్ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ఆధ్వర్యంలో గురువారం వైసిపి కార్యకర్తల సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ మాట్లాడుతూ ఇక్కడ నాయకులు ఎవరూ లేరు అందరం వైసిపి పార్టీ కార్యకర్తలమేనన్నారు. మనమందరం పార్టీ కోసం పనిచేసి జగనన్న సైనికులమని కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. మార్చి 3వ తేదిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన ఏర్పాట్లపై గురువారం తనకల్లు మండలంలోని ఎస్‌యంఎస్ ఫంక్షన్ హాల్‌నందు కార్యకర్తలతో సమావేశంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామాల నుండి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర సిఈసి సభ్యులు మాట్లాడుతూ విశ్వసనీయత కలిగి వివక్షత లేనిపార్టీ మనదని, మనమందరం జగనన్న ఆశయాల కోసం కలిసి పని చేద్దాం అని, పేదల సంక్షేమం కోసం మూడోసారి పార్టీని గెలిపిద్దాం అన్నారు. త్రి కార్యకర్తలను గుర్తుపెట్టుకొని అందరి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. మార్చి 3వ తేది మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సిఈసి సభ్యులు పూల శ్రీనివాసరెడ్డి, మాజీ రాష్ట్ర కార్యదర్శి వజ్రభాస్కర్‌రెడ్డి, వైసిపి నాయకులు సాదత్ అలీఖాన్, శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఛైర్మెన్ గోపాలకృష్ణ, మండల వైసిపి నాయకులు బైకు భాస్కర్‌రెడ్డి, ఆశోక వర్ధన్‌రెడ్డి, కొండా మల్లికార్జున, కొండకమర్ల ముస్తఫా, భక్తవత్సలరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, సర్పంచ్ భర్త చిన్నపరెడ్డి, ఎంపిటిసి హిమదర్‌రెడ్డి, శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, మునేనాయక్, మైనార్టీ నాయకులు బాబాఫక్రుద్దీన్, కొండా సుధాకర్, గౌస్‌పీర్, సర్పంచ్‌లు, సచివాలయ సిబ్బంది, బూత్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.